కార్బైడ్‌తో పండ్లు మాగపెడితే ముప్పు

నిషేధిత రసాయనాలు వాడితే క్రిమినల్ కేసులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే

సహజ పద్ధతిలో పండించిన పండ్లు

కాల్షియం కార్బైడ్‌తో పండించినవి..

కాల్షియం కార్బైడ్ వంటి హానికర రసాయనాలతో మాగ పెట్టిన మామిడి పండ్లు తింటే ప్రజల ఆరోగ్యానికి పెను ముప్పు తప్పదని కలెక్టర్ జి.లక్ష్మీశ హెచ్చరించారు. నిగనిగలాడే మామిడిని చూసి మోస పోవద్దన్నారు. మామిడి కొనుగోలులో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, వినియోగదారుల సంఘాల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తనిఖీలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. నిషేధిత రసాయనాలను వాడినట్టు రుజువైతే క్రిమినల్ కేసులను నమోదు చేయాలని పేర్కొన్నారు. నగరంలోని కలెక్టరేట్‌లో గురువారం జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. మామిడి, అరటి, బొప్పాయి వంటి తొందరగా పాడయ్యేందుకు అవకాశం ఉన్న పండ్లను మాగపెట్టడానికి నిషేధిత రసాయనాలను వినియోగించకుండా తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ.. పరిగడ్డి తదితర సహజ పద్ధతిలో పండించిన వాటితో ఆరోగ్యానికి హాని ఉండదన్నారు. హానికర రసాయనాలు ఆర్సెనిక్, ఫాస్ఫరస్‌లను వాడితే చర్మ వ్యాధులు, గొంతు సమస్యలు తలెత్తుతాయని చెప్పారు. వీటిపై రైతులు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. కృత్రిమంగా మాగబెట్టేందుకు అనుమతి ఉన్న ఈథెఫాన్ పొడిని వినియోగించే విధానంతో పాటు, ఇథిలీన్ ఛాంబర్లపై అవగాహన కల్పించాలన్నారు. 100 పీపీఎం వరకు మాత్రమే ఇథిలీన్ ట్రీట్‌మెంట్‌కు అనుమతి ఉందన్నారు. వీటి పొడి ప్యాకెట్లను ఎట్టిపరిస్థితుల్లో పండ్లను నేరుగా తాకకుండా చూడాలని చెప్పారు. కార్బైడ్ వినియోగించి పండించిన వాటిపై నల్లని మచ్చలు ఉంటాయని పేర్కొన్నారు.

సహాయ ఫుడ్ కంట్రోలర్‌కు ఫోన్ చేయండి

నగర పరిసరాల్లోని కేదారేశ్వరపేట, నున్న తదితర మార్కెట్లలో ఆహార భద్రత, మున్సిపల్, ఉద్యాన, మార్కెటింగ్ శాఖల అధికారులు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేయాలని కలెక్టర్ సూచించారు. నమూనాలు సేకరించి, పరీక్షలకు పంపాలన్నారు. ఎవరైనా నిషేధిత రసాయనాలను వినియోగిస్తున్నట్టు గుర్తిస్తే.. సహాయ ఫుడ్ కంట్రోలర్ **94403 79755** నంబర్‌కు ఫోన్ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఆహార భద్రత అధికారి, కమిటీ సభ్య కన్వీనర్ ఎన్.పూర్ణచంద్రరావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి.బాలాజీ కుమార్, ఏడీఎం కె.మంగమ్మ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రమేష్ బాబు, ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణాలకు ప్రతిపాదనలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో శాశ్వత అన్నదాన, కార్యాలయ భవన నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపామని ఆలయ ఈవో కిశోర్‌కుమార్ తెలిపారు. గురువారం పాలక మండలి ఛైర్మన్ జంగాల శ్రీనివాసరావు అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం ఈవో వివరాలు వెల్లడించారు. అన్నదానం, కార్యాలయ భవనాల నిర్మాణాలు చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఉన్న ఒక పొంగలిషెడ్డును 5 దుకాణాలుగా మార్పు చేయడం, పాత కేశఖండనశాలను పొంగలిషెడ్డుగా మార్పు చేస్తామని చెప్పారు. ఆలయ ప్రాంగణంలో ఇటీవల నిర్మాణాలు చేసిన ప్రాంతాల్లో మెరక పనులు, సిమెంటు రోడ్డు, గోడ నిర్మాణాలు చేపట్టే విషయమై చర్చించినట్లు తెలిపారు. జనవరి నుంచి ఆలయంలో జరిగిన టెండర్లు, ఇతర ఆదాయ, వ్యయాలకు పాలకవర్గ ఆమోదం తెలిపిందన్నారు. ఆలయ ఈఈ రమ, ఏఈవోలు తిరుమలేశ్వరరావు, ఉమాపతి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఉప కార్మిక కమిషనర్ కార్యాలయం మార్పు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఇప్పటి వరకు నగరంలోని సూర్యారావుపేటలో ఉన్న కార్మిక శాఖ ఉప కమిషనర్ కార్యాలయాన్ని గవర్నర్‌పేట, ఏలూరు రోడ్డు.. స్వర్ణ కాంప్లెక్స్‌లోని రెండో అంతస్తులోకి తరలించారు. ఈ మార్పును గమనించాలని ఆ శాఖ ఉప కమిషనర్ సి.హెచ్.ఆషారాణి గురువారం ఓ ప్రకటనలో సూచించారు. దుకాణాలు, సంస్థలు, కర్మాగారాలు, పరిశ్రమల యజమానులు, ఉద్యోగులు కార్యాలయ మార్పు విషయాన్ని గమనించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

నైపుణ్యాల నెలవు.. కదిలొచ్చె కొలువు

ప్రాంగణ ఎంపికల్లో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉద్యోగాలు

కరెన్సీనగర్, నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

విద్యార్థికి నియామక పత్రం అందజేస్తున్న కంపెనీ ప్రతినిధులు

ఏడాది	కళాశాల	విద్యార్థులు	ఎంపిక	శాతం
2023-24	విజయవాడ	464	312	67
2023-24	నందిగామ	43	21	49
2024-25	విజయవాడ	348	315	92
2024-25	నందిగామ	54	46	86

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో చదివిన విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు లభించాయి. ప్రాంగణ ఎంపికల్లో ఎక్కువమంది కొలువులు సాధించారు. జిల్లాలో విజయవాడ, నందిగామలో కళాశాలలు ఉన్నాయి. చివరి సంవత్సరం చదువుతున్నప్పుడే కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు చేశారు. ఆకర్షణీయమైన ప్యాకేజీలు ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించారు.

☛ ప్రస్తుతం పరిశ్రమల్లో డిప్లమా అభ్యర్థుల అవసరం ఉంది. పాలిటెక్నిక్ పూర్తి చేసి ఇంజినీరింగ్ విద్యకు ఆకర్షితులు అవుతున్నా... పాలిటెక్నిక్ చదువుతుండగా వస్తున్న ఉద్యోగాన్ని వదలడానికి ఇష్టపడడం లేదు. మొదట్లో వేతనం తక్కువగా ఉన్నా... అనుభవం వస్తే మెరుగైన జీతం వస్తుందని కొలువుల్లో చేరుతున్నారు.

బాధ్యత తీసుకొని..

☛ విజయవాడ, నందిగామ ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించే బాధ్యతను ప్రభుత్వం భుజాన వేసుకుంది. విజయవాడలో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, మెటలర్జీ, ఆటోమొబైల్ ట్రేడులున్నాయి.

☛ గత ఏడాది కాలంలో 39 మంది కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఒక్కో విద్యార్థి రెండు నుంచి నాలుగు కంపెనీల ఆఫర్లు అందుకున్నారు. ఏడాదికి రూ.1.2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు ప్యాకేజీ ఇచ్చారు.

☛ నూరు శాతం విద్యార్థులు కొలువులు సాధించేలా ప్రయత్నాలు చేస్తున్నామని ప్రిన్సిపల్ ఎం.విజయసారథి, ప్లేస్‌మెంట్ అధికారి విజయ్‌భాస్కర్ తెలిపారు.

☛ నందిగామ కళాశాల(మహిళలు)లో డీఈసీఈ, డీసీసీపీ కోర్సులు ఉన్నాయి. రెండేళ్లలో 67 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. అత్యధికంగా రూ.2.02 లక్షల వార్షిక వేతనానికి ఎంపికయ్యారు.

నాలుగు కంపెనీలకు ఎంపికయ్యా

నాది విజయవాడ. చివరి ఏడాదిలో జరిగిన ప్రాంగణ ఎంపికలో రాణి మద్రాస్ (రూ.2.7 లక్షల ప్యాకేజీ), వీల్స్ ఇండియా (రూ.2.4 లక్షలు), జీఈ ఏరోస్పేస్(రూ.2.5 లక్షలు), అల్ట్రాటెక్ (రూ.4 లక్షలు) ఉద్యోగాలు వచ్చాయి. అల్ట్రాటెక్‌లో చేరుదామనుకుంటున్నా.

– పి. చైతన్యకిశోర్

ఏడాదికి రూ.2 లక్షల వేతనం

నందిగామ కళాశాలలో ఈసీఈ డిప్లొమా చేశాను. క్యాంపస్ ఇంటర్వ్యూల్లో చెన్నై హెచ్ఎల్ మ్యాండో కంపెనీలో డిజైనింగ్ టెక్నీషియన్ ఉద్యోగానికి ఎంపికయ్యాను. వార్షిక వేతనం రూ.2 లక్షలు ఇస్తున్నారు. ఇదే కంపెనీలో మేనేజరు కావాలన్నది నా లక్ష్యం.

– చవాకుల మహాలక్ష్మి

దివ్యాంగ అభ్యర్థులకు డీఎస్సీ శిక్షణ

11లోగా దరఖాస్తుల ఆహ్వానం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : దృష్టి, వినికిడి లోపాలు, శారీరక వైకల్యం కలిగిన అభ్యర్థుల కోసం ఉచిత మెగా డీఎస్సీ క్రాష్ కోర్సు శిక్షణ కార్యక్రమాన్ని విజయవాడలో నిర్వహిస్తారు. ఎస్జీటీ ఉపాధ్యాయ ఉద్యోగాలకు అర్హత కలిగిన వారికి శిక్షణ ఇస్తారు. దీనికోసం ఈ నెల 11వ తేదీ వరకు https:///mdfc.apcfss.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడీ వి.కామరాజు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కనీసం 40 శాతం మేర వికలాంగత్వం ఉన్న వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. జిల్లాలో టెట్ అర్హత పొందిన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

అత్యవసర వైద్య సేవలకు సిద్ధం

సీహెచ్‌వోల సంఘీభావం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో స్థానికంగా అత్యవసర వైద్య సేవలు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఎన్టీఆర్ జిల్లా విలేజ్ క్లినిక్‌ల సీహెచ్‌వోల అసోసియేషన్ నాయకులు గురువారం ప్రకటించారు. గత కొన్ని రోజులుగా నిరవధిక సమ్మెలో ఉన్న తాము.. ఆపరేషన్ సిందూర్ కారణంగా ఆందోళనకు సడలింపు ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. నగరంలోని గాంధీనగర్‌లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లకార్డులు చేతపట్టి తెలిపారు. ప్రభుత్వం సంఘీభావం లేదా అధికారులు తమకు సరైన హామీ ఇస్తే అత్యవసర వైద్య సేవల్లో పాల్గొంటామన్నారు. ఎలాంటి హామీ లభించని పక్షంలో.. దేశం కోసం అత్యవసర వైద్య సేవలు అందిస్తామన్నారు. ఆపరేషన్ సిందూర్ పూర్తయ్యాక తిరిగి ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొంటామని వివరించారు.

మద్యం కుంభకోణంపై దృష్టి మరల్చేందుకే నాపై ఆరోపణలు : ఎంపీ శివనాథ్

సీబీఐ విచారణ కోరుతూ రాసిన లేఖ చూపిస్తున్న చిన్ని

పటమట, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన రూ.3,600 కోట్ల మద్యం కుంభకోణం నుంచి అందరి దృష్టి మరల్చేందుకు మాజీ సీఎం జగన్, ఆయన పాలేరు మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) కలిసి కావాలనే తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) మండిపడ్డారు. జగన్ నేతృత్వంలో వైకాపా నేతలంతా పది రోజుల కిందట హైదరాబాద్‌లో కలిసి.. రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ కుట్రకు అంకురార్పణ చేశారని ఆరోపించారు. మద్యం కుంభకోణం సూత్రదారులెవరో నిగ్గు తేల్చాలని స్వయంగా తానే సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాసినట్టు వెల్లడించారు. ఎన్టీఆర్ భవన్‌లో గురువారం ఎంపీ విలేకరులతో మాట్లాడుతూ.. 'నాపై కేశినేని నాని పనిగట్టుకుని అసత్య ప్రచారం చేస్తున్నారు. గత ఆరేళ్లుగా జగన్ దగ్గర పాలేరులా నాని పనిచేస్తున్నారు. జగన్ నమ్మినబంట్లయిన ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్ప, విజయవాడ పాలేరు కలిసి నా వివరాలు సేకరించి అసత్య ఆరోపణలు చేస్తున్నారు. హైదరాబాద్‌లో నా స్థలం, కెసి రెడ్డి స్థలం పక్కపక్కనే ఉండేవి. నా స్థలంలోకి వెళ్లాలంటే.. ఆయన స్థలం మీదుగానే వెళ్లాలి. అందుకే తప్పనిసరి పరిస్థితుల్లో ఆ స్థలం అభివృద్ధి చేసేందుకు అతనితో కలిసి సంస్థ ఏర్పాటు చేయాల్సి వచ్చింది. సంస్థ ప్రారంభించిన ఆరు నెలల తర్వాత ఆయనకు జగన్‌తో సంబంధాలు ఉన్నాయని తెలిసింది. దాంతో రూ.కోట్ల నష్టమైనా లెక్క చేయకుండా ఆ సంస్థ నుంచి బయటకు వచ్చేశాను. అప్పటినుంచి ఆయనతో నాకు సంబంధాలు లేవు.' అని శివనాథ్ స్పష్టం చేశారు. మద్యం కుంభకోణంలో నగదు అంతా జగన్‌రెడ్డికి వెళ్లిందనే విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. జగన్‌కు ఆ కుంభకోణంతో సంబంధం లేకుంటే 24 గంటల్లోపు సీబీఐ విచారణ కోరాలని సవాల్ విసిరారు.

రక్షిత నీటి పథకాల తనిఖీకి కమిటీలు

ఎన్టీఆర్ కలెక్టరేట్: జిల్లాలోని రక్షిత తాగునీటి పథకాల (ఓహెచ్ఎస్ఆర్‌ల) తనిఖీల కోసం గ్రామ స్థాయి కమిటీలు వేసినట్టు కలెక్టర్ జి.లక్ష్మీశ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సర్పంచి, ఇద్దరు వార్డు సభ్యులు, జల జీవన్ మిషన్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఇంజినీరింగ్ సహాయకునితో కమిటీ వేశామన్నారు. రక్షిత పథకం నుంచి పైప్‌లైన్ల చివరి వరకు నీటి సరఫరా ఇబ్బందులను పరిశీలిస్తారని వివరించారు. లీకేజీలు, మరమ్మతులు, నూతన పైపులైన్లు వేయడం, పైపులు మురుగు నీటిలో కలిసి ఉంటే గుర్తించి సరి చేయడం, మంచినీటి వనరుల వద్ద పరిశుభ్రత తదితరాలు పరిశీలిస్తారు. మూడు రోజుల్లో లోపాలను గుర్తించి నమోదు చేయాలని మండల పరిషత్తు, డివిజనల్, గ్రామ పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఉగ్ర శిబిరాలపై దాడి అభినందనీయం

వాహనదారుడికి మిఠాయిలు పంచుతున్న ఫారూఖ్‌షిబ్లీ

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : భారతదేశ మహిళల సింధూరాన్ని చెరిపిన ఉగ్రవాదుల శిబిరాలపై భారత సైన్యం దాడులు చేయడం అభినందనీయమని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారూఖ్‌షిబ్లీ అన్నారు. దేశానికి పెను ముప్పుగా మారిన పాకిస్థాన్‌లోని ఉగ్రవాదుల శిబిరాలపై భారత సైన్యం దాడి చేసిన నేపథ్యంలో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మొగల్రాజపురంలో గురువారం వేడుకలు నిర్వహించారు. వంద అడుగుల త్రివర్ణ పతాకాన్ని సిద్ధార్థ పబ్లిక్ పాఠశాల రహదారిలో ప్రదర్శించారు. వాహనదారులు, పాదచారులకు మిఠాయిలు పంచారు. 'మేముంతా భారతీయులం.. ఐకమత్యంగా ఉంటాం. ఎవరైనా మా దేశం జోలికి వస్తే అంతు చూస్తాం' అంటూ మైనార్టీ హక్కుల పరిరక్షణ ప్రతినిధులు నినాదాలు చేశారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఈ నెల 12వ తేదీ నుంచి 20 వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రథమ, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సర పరీక్షలు ఉంటాయి. ప్రథమ సంవత్సరానికి సంబంధించి బెటర్‌మెంట్ రాసే విద్యార్థులు సహా మొత్తం 28,909 మంది ఉన్నారు. దీనికోసం 73 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ద్వితీయ సంవత్సరానికి 5,565 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరికి 23 కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. పరీక్షల నిర్వహణపై నగరంలోని కలెక్టరేట్‌లో గురువారం సమన్వయ అధికారులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ.. ఆయా కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి, విజయవంతం చేయాలన్నారు. తాగునీరు, విద్యుత్తు తదితర సౌకర్యాలు కల్పించాలని, ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపాలని సూచించారు. డీఐఈవో బి.ప్రభాకరరావు, డీఈవో యు.వి.సుబ్బారావు, డీఈసీ సభ్యులు జి.ఝాన్సీ, ఎన్.వెంకట్రావు, టి.ఆర్యపతి, వీఎంసీ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, డీపీవో పి.లావణ్య కుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని డిమాండ్

ధర్నాచౌక్‌లో నాయకులు, కార్మికుల నిరసన

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : రాష్ట్ర వ్యాప్తంగా 126 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీల్లో పని చేసే అన్ని విభాగాల కార్మికులకు వేతనాలు పెంచాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.కోటేశ్వరగౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ధర్నా చౌక్‌లో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అత్యవసరాలైన నీటి సరఫరా, వీధి దీపాలు, డ్రైనేజీ, మెకానిక్‌లు, టౌన్ ప్లానింగ్ తదితర విభాగాలకు చెందిన టెక్నికల్ సిబ్బందికి రూ.29,200, నాన్ టెక్నికల్ సిబ్బంది వేతనం రూ.24,500 చొప్పున అమలు చేయాలని కోరారు. పదేళ్లు పైబడిన ఇంజినీరింగ్ మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ఆప్కాస్ రద్దు చేసి కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇతర ఉద్యోగులతో సమానంగా గ్రాట్యుటీ, కనీస పింఛను రూ.10వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బత్తుల శివశంకర్, గుంటుపల్లి శేషగిరిరావు, పిట్టా మహేష్‌బాబు, జయపాల్, బుచ్చిబాబు, ఎం.డి.గౌస్, వేముల జయపాల్, పగిడిపల్లి కృష్ణ, కార్మికులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

(కిలో లో రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ పారం లిఫ్టింగ్ ధర -134 రిటైల్ ధర 156 చికెన్ విత్ స్కిన్ - 226, చికెన్ స్కిన్‌లెస్ - 257.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & బ్రీడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ పారం లిఫ్టింగ్ ధర - 140, 149, 160 చికెన్ విత్ స్కిన్ - 270 చికెన్ స్కిన్‌లెస్ - 280.

నెక్ సూచించిన కోడిగుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ఫ్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 500 (వాణిజ్యం & పరిశ్రమల సహకారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.90/-.

విద్యుదాఘాతంతో వివాహిత మృతి

నందిని (పాత చిత్రం)

కంచికచర్ల, న్యూస్‌టుడే : ఇంట్లో ఉన్న తీగపై బట్టలు ఆరేస్తుండగా విద్యుదాఘాతానికి గురై వివాహిత మృతి చెందిన ఘటన కంచికచర్లలో చోటుచేసుకుందని ఎస్సై బోనగిరి రాజు తెలిపారు. స్థానిక ప్రణీత కాలనీకి చెందిన చెంబేటి నందిని(24) గురువారం ఉదయం ఉతికిన దుస్తులు ఇంట్లో ఉన్న తీగపై ఆరేస్తుండగా, ఇంటికి విద్యుత్తు సరఫరా చేసే సర్వీసు వైరుకు తగిలాయి. దీంతో నందిని విద్యుదాఘాతానికి గురై పడిపోయింది. కుటుంబ సభ్యులు వెంటనే స్థానికంగా ప్రాథమిక చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నందిని మరణించింది. ఆమెకు ఏడేళ్ల కిందట వివాహమైంది. 5 సంవత్సరాల వయసు గల ఒక బాబు ఉన్నాడు. నందిని తండ్రి చిన వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

భూ సేకరణపై భిన్నాభిప్రాయాలు

అధికారులను ప్రశ్నిస్తున్న త్రిలోచనాపురం రైతులు

కొండపల్లి, ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు నేపథ్యంలో భూ సేకరణ కోసం జరిగిన గ్రామసభ భిన్నభిప్రాయాలకు వేదికగా మారింది. గురువారం ఇబ్రహీంపట్నం గ్రామీణ మండలం మూలపాడు, కొటికలపూడిలో రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు ముందుకొచ్చి రాష్ట్రాభివృద్ధే ధ్యేయమని, తాము ప్రభుత్వానికి పొలాలు ఇస్తామన్నారు. దీనిపై త్రిలోచనాపురానికి చెందిన రైతులు, స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తమకు ఉన్న పొలాలు కొంతేనని, వాటి సాగుతోనే తమకు జీవనాధారమన్నారు. ఎటువంటి విధి విధానాలు తెలియజేయకుండా పొలాలు, స్థలాలు ఇవ్వాలి అనడం సమంజసం కాదన్నారు. దీంతో భిన్నాభిప్రాయాలు తెలిపిన అన్నదాతల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. తహసీల్దారు వెంకటేశ్వర్లు, పోలీసులు కలగజేసుకుని వారందరిని వారించారు. అనంతరం తహసీల్దారు మాట్లాడుతూ విధి విధానాలు వెలువడిన తర్వాత ఉన్నతాధికారుల పర్యవేక్షణలో తిరిగి రైతుల అభిప్రాయ సేకరణ ఉంటుందన్నారు. మూలపాడు, కేతనకొండ, పెద్ద చెరువు, ఏనుగుగడ్డ వాగు, కొటికలపూడి బ్రిడ్జి ప్రాంతాన్ని కలుపుకొంటూ జాతీయ రహదారికి ఇరు వైపులా మొత్తం 3,000 వేల ఎకరాలను సేకరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ సరైన, మెరుగైన పరిహారం ఇచ్చేందుకు ఆలోచన చేస్తుందని తెలిపారు.

రిటైనింగ్ వాల్ పనుల ప్రారంభం

కొండపల్లి, న్యూస్‌టుడే : స్థానిక శాంతినగర్ వద్ద బుడమేరుకు మూడు భారీ గండ్లు పడిన ప్రాంతంలో రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు గుత్తేదారులు గురువారం పనులు ప్రారంభించారు. ఇప్పటికే మట్టి పరీక్షలు ముగిసిన నేపథ్యంలో రూ. 28 కోట్లకు పనులను దక్కించుకొన్న గుత్తేదారులు ఆయా ప్రాంతాల్లో రక్షణ గోడలను నిర్మించనున్నారు.

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

DR.N.T.R. UNIVERSITY OF HEALTH SCIENCES, A.P., VIJAYAWADA-520008
SHORT TENDER NOTICE
No.01/We/TS/DM2/25 Date: 08.05.2025
Sealed Tenders are invited for the following work at Dr. NTR University of Health Sciences, Vijayawada.

Sl.No	Name of the work
1.	Supply and installation of 4 Nos. of Tower Air Conditioners with all necessary electrical wiring at various places of Dr. NTR UHS, Vijayawada. Note: For further details visit University website: https://drntr.uhsap.in

Sd/- Dr.V.RADHIKA REDDY, REGISTRAR

LIC HFL — LIC HOUSING FINANCE LTD
LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
విజయవాడ ఏరియా ఆఫీస్: 27-10-1/1, మొదటి అంతస్తు, ఉమియా నివాస్, అత్త రత్తయ్య వీధి, గవర్నర్ పేట, విజయవాడ-52002, ఫోన్: 0866-2571320.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 నందు చెప్పబడిన నిబంధనలు మరియు అందలి సెక్షన్ 13(12)తో కలిపి చదవబడే విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకొంటూ ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేసియున్నారని ఇందుమూలముగా తెలియజేయడమైనది. అయినప్పటికీనీ మా నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను ఈ ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లింపులో విఫలమైనందున, ఈ దిగువ చెప్పబడిన నంతకందారుడు, ఈ దిగువ చెప్పిన ఆస్తులను నదరు పై చట్టం యొక్క సెక్షన్ 13(4) తో కలిపి చదవబడే నిబంధన 8 క్రింద భౌతికముగా స్వాధీనము చేసికొనియున్నారు.

లోన్ నెం. / ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీత పేరు	స్థిరాస్తి వివరములు	రిజర్వుధర (రూ.)	ధరాపత్తు (రిజర్వు ధరలో 10%)	బ్యాంక్ వివరములు (ధరాపత్తు బదిలీ చేయవలసిన)
లోన్ ఖాతా నెం. 720100001630 శ్రీపతి శ్రీనివాసరావు కొండవల్లి (అభ్యర్థి/ఋణగ్రహీత) విజయవాడ ఏరియా ఆఫీసు: ఫోన్ నెం: 9951534212 & 8686123959	షెడ్యూలు-ఎ: కృష్ణా జిల్లా, ప్రసాదంపాడు గ్రామపంచాయితీ, ప్రసాదంపాడు గ్రామం, కెకెఆర్ టవర్స్, సమీప డి.నెం. 7-100, ఆర్.ఎస్. నెం. 76, మొత్తం 530.33